క్లుప్తంగా

శిథిలావస్థలో ఉన్న గృహ యజమానులకు నోటీసులు

మిర్యాలగూడ టౌన్ : రానున్న వర్షకాలాన్ని దృష్టిలో ఉంచుకొని బుధవారం శిథిలావస్థలో ఉన్న గృహ యజమానులకు టీపీఎస్ అంజయ్య నోటీసులు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శిథిలావస్థలో ఉన్న గృహాలు ఎక్కడైనా చిన్న చిన్న రిపేర్లు ఉంటే చేయించుకోవాలని, రిపేర్లు చేయలేని పరిస్థితి ఉంటే వెంటనే ఆ గృహాలను ఖాళీ చేయాలన్నారు. శిథిలావస్థలో ఉన్న గృహాలతో ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు ఈ నోటీసులు ఇస్తున్నట్లు తెలిపారు. ఇప్పటి వరకు మున్సిపాలిటీలో 20 గృహాలను గుర్తించి ముందస్తుగా నోటీసులు ఇచ్చినట్లు తెలిపారు. ఆయన వెంట టౌన్ ప్లానింగ్ సిబ్బంది ఏజాజ్, సైదులు, మౌలానా తదితరులు ఉన్నారు.

అక్రమంగా మట్టి తరలిస్తున్న వాహనాలు సీజ్

అడవిదేవులపల్లి : మండలంలోని ఉల్సాయి పాలెంలో 145వ సర్వే నంబరులోని ప్రభుత్వ భూమిలో అక్రమంగా మట్టిని తరలిస్తున్నారు. బుధవారం 'సాక్షి'లో 'గుట్టుగా తవ్వేస్తున్నారు' అనే శీర్షికన కథనం ప్రచురితమైంది. దీంతో స్పందించిన తహసీల్దార్ రాగ్యానాయక్ ఆధ్వర్యంలో అధికారులు గుట్ట వద్దకు వెళ్లి వాహనాన్ని సీజ్ చేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ రాగ్యానాయక్ మాట్లాడుతూ ప్రభుత్వ భూముల్లో అక్రమంగా మట్టిని తవ్వినా, అక్రమంగా తరలించిన వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆయన వెంట ఆర్ఐ శ్యాం తదితరులున్నారు.

వరంగల్‌కు తరలిరావాలి

మిర్యాలగూడ టౌన్ : పద్మ శ్రీ అవార్డు అందుకున్న ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మంద కృష్ణ మాదిగ ఈనెల 31వ తేదీన వరంగల్‌కు వస్తున్నందున స్వాగతం పలికి సన్మాన సభలో పాల్గొనేందుకు ఎమ్మార్పీఎస్, ప్రజా సంఘాలు భారీ ఎత్తున తరలిరావాలని ఎంఎస్పీ మిర్యాలగూడ నియోజకవర్గ ఇన్‌చార్జ్ మచ్చ ఏడుకొండలు పిలుపునిచ్చారు. బుధవారం మిర్యాలగూడలో నిర్వహించిన ఎమ్మార్పీఎస్, ప్రజా సంఘాల ముఖ్యుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మంద కృష్ణకు పద్మశ్రీ రావడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఈ సమావేశంలో నియోజకవర్గ ఇన్‌చార్జ్ సంద్రా నాగరాజు, జిల్లా అధికార ప్రతినిధి మడుపు శ్రీనివాస్, చింత మధు, గంధం సాల్మన్, చైతన్యరెడ్డి, దైద సురేష్, సుధాకర్, సూరయ్య తదితరులు పాల్గొన్నారు.

విత్తనాలు అందుబాటులో ఉంచాలి

వేములపల్లి : వానాకాలం సీజన్‌లో రైతులకు అవసరమైన విత్తనాలను అందుబాటులో ఉంచాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు డబ్బికార్ మల్లేష్ వ్యవసాయ అధికారులను కోరారు. బుధవారం వేములపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వర్షాలు పడుతున్నందున రైతులకు విత్తనాలు, ఎరువుల కొరత లేకుండా అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవాన్నారు. ప్రభుత్వం విత్తనాలను సబ్సిడీపై అందించాలని కోరారు. నకిలీ విత్తనాలు, పురుగు మందులు అమ్మే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు వీరేపల్లి వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి పాదూరి శశిధర్‌రెడ్డి, రెమడాల పరుశురాములు, చినసైదులు, ప్రణీత్‌రెడ్డి, సైదులు, వెంకన్న, భిక్షం, ఎల్లయ్య, లక్ష్మమ్మ, శ్రీనివాస్‌రెడ్డి, సుకన్య, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

కబ్జాలో ఉన్న భూములను స్వాధీనం చేసుకోవాలి

తిరుమలగిరి(నాగార్జునసాగర్): తిరుమలగిరిసాగర్ మండల కేంద్రంలో కబ్జాలో ఉన్న ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకోవాలని కోరుతూ సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో తహసీల్దార్‌కు బుధవారం వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తిరుమలగిరి మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాలు, బీసీ హాస్టల్, బీసీ గురుకుల పాఠశాలలు అద్దె భవనాలలో కొనసాగుతున్నాయని, కబ్జా భూములను స్వాధీనం చేసుకుని వాటిలో ఈ పక్కా భవనాలు నిర్మించాలన్నారు. మండల కేంద్రం ఏర్పడి ఎనిమిది ఏళ్లు గడుస్తున్నా సొంత భవనాలు లేకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు జగదీష్, పుల్లన్న, చాంద్‌పాషా, గోపి, నితిన్ తదితరులు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అన్నదానం

మిర్యాలగూడ టౌన్ : పట్టణంలోని మేరెడ్డి రామచంద్రారెడ్డి స్మారక గ్రంథాలయంలో దాతల సహకారంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న యువతకు అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమం బుధవారం 74వ రోజుకు చేరుకుంది. మంచుకొండ సత్తెమ్మ జ్ఞాపకార్థం కుటుంబ సభ్యులు మంచుకొండ నర్సింహా–నిర్మలారాణి, క్లబ్ అధ్యక్షుడు యానగండ్ల లింగయ్య– కళావతి పెళ్లిరోజు సందర్భంగా బుధవారం అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో రైస్ మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కర్నాటి రమేష్, క్లబ్ కోశాధికారి బీఎం నాయుడు, ముక్కపాటి వెంకటేశ్వర్‌రావు, ఏచూరి మురహరి– భాగ్యలక్ష్మి, క్యామ వెంకటేశం, సింగు రాంబాబు, కోలా సైదులు, కర్ర రామిరెడ్డి, గుంటూరు జనార్దన్, ఎల్ఎన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వార్డుల్లోనే చెత్తకుప్పలకు నిప్పు

- చెత్తను డంపింగ్ యార్డుకు తరలించని పారిశుద్ధ్య కార్మికులు
- ఇబ్బంది పడుతున్న కాలనీవాసులు

మిర్యాలగూడ టౌన్ : రోడ్లపై ఊడ్చే చెత్తతో పాటు రహదారుల వెంట వేస్తున్న చెత్త కుప్పలను పారిశుద్ధ్య కార్మికులు ఎప్పటి కప్పుడు తొలగించడంతో దీంతో దుర్వాసన వస్తుంది. అంతేగాక అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో పారిశుద్ధ్య అస్తవ్యస్తంగా మారిందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీంతో పాటు కొంత మంది పారిశుద్ధ్య కార్మికులు అక్కడే చెత్తకు నిప్పంటిస్తున్నారు. దీంతో వెలువడే పొగతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

అస్తవ్యస్తంగా పారిశుద్ధ్యం

వీటి పరిధిలో డ్రెయినేజి, పారిశుద్ధ్య వ్యవస్థను అస్తవ్యస్తంగా మారింది. పలు వార్డుల్లో కొంత మంది పారిశుద్ధ్య సిబ్బంది చెత్తను డంపింగ్ యార్డుకు తరలించాల్సి ఉండగా వారు మాత్రం ఎక్కడపడితే అక్కడ చెత్తకు నిప్పు పెట్టడంతో ఆ ప్రాంతవాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవడంతో పాటు బహిరంగ ప్రదేశాల్లో చెత్త కుప్పలకు నిప్పు పెట్టకుండా డంపింగ్ యార్డుకు తరలించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. అదే విధంగా మిర్యాలగూడ పట్టణంలోని సబ్ జైలు రోడ్డులో ప్రభుత్వ పెట్రోల్ బంక్ సమీపంలో చెత్త కుప్పలు, కుప్పలుగా దర్శనం ఇస్తుండటంతో పారిశుద్ధ్య వ్యవస్థ మరింత అస్తవ్యస్థంగా మారింది. అధికారులు చెత్త ఎక్కడపడితే అక్కడ వేస్తున్న వారిపై కఠిన చర్యలను తీసుకోవాలని ఆయా కాలనీల వాసులు కోరుతున్నారు.


ఇళ్ల మధ్య తగలపడుతున్న చెత్త కుప్ప

అవగాహన కల్పించాలి

రోడ్డు పక్కన, డ్రెయినేజీ చెత్త వేయకుండా ప్రధాన సెంటర్‌లలో పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించాలి. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి. చెత్తవేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి. పారిశుద్ధకార్మికులు ఊడ్చిన చెత్తను అక్కడే కాల్చివేయకుండా డంపింగ్ యార్డుకు తరలించేలా చర్యలు తీసుకోవాలి. – శ్రీకాంత్, మిర్యాలగూడ

చర్యలు తీసుకుంటాం



మున్సిపాలిటీలోని అన్ని వార్డుల్లో చెత్తను దహనం చేస్తున్నవ విషయం నా దృష్టికి రాలేదు. ఈ విషయంపై పూర్తి స్థాయిలో సమగ్ర విచారణ జరిపి అందుకు బాధ్యులపై చర్యలను తీసుకుంటాం. ఇప్పటికే చెత్త విషయంపై ఒక వైపు ఆటోల ద్వారా, చెత్త సేకరణ జరుగుతుందో లేదో.. ఈవిషయంపై ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నాను. – మహ్మద్ యూసుఫ్, మున్సిపల్ కమిషనర్, మిర్యాలగూడ

అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇల్లు

- కలెక్టర్ ఇలా త్రిపాఠి, దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్

దేవరకొండ : అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తుందని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. బుధవారం దేవరకొండ పట్టణంలోని సాయిశివ ఫంక్షన్‌హాల్‌లో నియోజకవర్గ పరిధిలోని వివిధ మండలాలకు చెందిన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు వారు పట్టాలు పంపిణీ చేసి మాట్లాడారు. ఇందిరమ్మ ఇళ్ల జాబితా పారదర్శకంగా రూపొందించడం జరిగిందన్నారు. మొదటి విడుతలో ఇల్లురాని వారు కంగారు పడాల్సిన అవసరం లేదని, మొదటి విడుతలో కేవలం ఇల్లు కట్టుకునేందుకు స్థలం ఉన్న వారికి మాత్రమే మంజూరు చేశామన్నారు. రానున్న మూడున్నరేళ్లలో 20వేల ఇళ్లు కట్టించే బాధ్యత తనదని ఎమ్మెల్యే భరోసానిచ్చారు. కార్యక్రమంలో హౌసింగ్ పీడీ రాజ్‌కుమార్, ఆర్డీఓ రమణారెడ్డి, మండలాల ఎంపీడీఓలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.


లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ చేస్తున్న కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎమ్మెల్యే బాలునాయక్

యాక్టివిటీ రూమ్‌లకు ప్రాధాన్యం ఇవ్వాలి

భవిత కేంద్రాల్లో యాక్టివిటీ రూమ్‌లకు ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. బుధవారం దేవరకొండ పట్టణంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన భవిత కేంద్రాన్ని ఆమె తనిఖీ చేసి మాట్లాడారు. భవిత కేంద్రాల్లో ర్యాంపులు, టాయిలెట్స్ తప్పనిసరిగా ఉండాలన్నారు. ఆమె వెంట హౌసింగ్ పీడీ రాజ్‌కుమార్, ఆర్డీఓ రమణారెడ్డి, తహసీల్దార్ మధుసూదన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు సకాలంలో పూర్తిచేయాలి


బంగారు మైసమ్మ తల్లికి పూజలు చేస్తున్న ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, తదితరులు

మిర్యాలగూడ టౌన్ : మున్సిపాలిటీ పరిధిలో నిర్దేశించిన పనులను సకాలంలో పూర్తి చేయాలని, లేకపోతే కఠిన చర్యలు తప్పవని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. బుధవారం మున్సిపల్ ఉద్యోగ, సిబ్బందితో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మున్సిపాలిటీలో జరుగుతున్న ప్రతి పనిపై వారానికి ఒక్కసారి సమీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు. గతంలో నిర్దేశించిన అంశాలను సకాలంలో పూర్తి చేయలేదన్నారు. ప్రతి ఒక్కరూ చిత్తశుద్ధితో పనిచేయాలన్నారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్, మిర్యాలగూడ మున్సిపల్ స్పెషల్ ఆఫీసర్, సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్, మున్సిపల్ కమిషనర్ మహ్మద్ యూసుఫ్, మున్సిపల్ డీఈఈ వెంకన్న, ఆర్ఓ జ్ఞానేశ్వరీ, శానిటరీ ఇన్‌స్పెక్టర్ వెంటరమణ, టీపీఎస్ అంజయ్య, మెప్మా టీఎంసీ పాతేపాక బక్కయ్య , పర్యావరణ ఇంజనీర్ శ్వేతారెడ్డి పాల్గొన్నారు.

ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలి

ప్రతిఒక్కరూ ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. బుధవారం దామరచర్ల మండలంలోని కల్లేపల్లి బంగారు మైసమ్మ ఆలయాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అమ్మవారి ఆలయ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు ఉన్నారు.

పేద ప్రజల గుండెల్లో ఎన్‌టీఆర్ పదిలం

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు నేటికీ పేద ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని మాజీ జెడ్పీ చైర్మన్ సీడీ రవికుమార్, ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. బుధవారం ఎన్టీఆర్ 102వ జయంతి సందర్భంగా సాగర్ రోడ్డులో ఆర్టీసీ బస్టాండ్ వద్ద గల ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అదే విధంగా వివిధ సంఘాలు, రాజకీయ పార్టీలు ఎన్టీఆర్‌కు ఘనంగా నివాళులర్పించాయి. అదే విధంగా టీడీపీ, కమ్మ సంఘాల ఆధ్వర్యంలో కూడా ఎన్‌టీఆర్‌కు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు గాయం ఉపేందర్‌రెడ్డి, పగిడి రామలింగయ్య యాదవ్, పాతూరి ప్రసాద్‌రావు, వెంకన్న గౌడ్, రామకృష్ణ, సత్యం, వడ్డెబోయిన నసిరుద్దీన్‌బాబా, మట్టయ్య, వెంకటేశ్వర్లు, గోపాలకృష్ణ, అనంతరాములు, తదితరులున్నారు.

మిర్యాలగూడ మున్సిపల్ ప్రత్యేకాధికారిగా సబ్ కలెక్టర్

- బాధ్యతలు స్వీకరించిన నారాయణ్ అమిత్


బాధ్యతలు స్వీకరిస్తున్న సబ్ కలెక్టర్

మిర్యాలగూడ టౌన్ : మిర్యాలగూడ మున్సిపల్ స్పెషల్ ఆఫీసర్‌గా జిల్లా లోకల్‌బాడీ అదనపు కలెక్టర్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ బుధవారం బాధ్యతలను స్వీకరించారు. ముందుగా మున్సిపల్ అధికారులు, ఉద్యోగ సిబ్బంది మొక్కలతో పాటు శాలుశాలతో సత్కరించారు. అనంతరం ఉద్యోగులు, అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మున్సిపాలిటీని ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు, అవినీతి రహిత మున్సిపాలిటీగా ప్రత్యేక గుర్తింపు వచ్చే విధంగా అందరూ సమన్వయంతో పనిచేయాలన్నారు. ఎవరిపైనా ఫిర్యాదులు వచ్చినా ఉపేక్షించమన్నారు. సమర్థంతంగా పనిచేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. వీధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించవద్దన్నారు. అదే విధంగా పలువురిపై పలు ఆరోపణలు రావడం జరిగిందన్నారు. ఈ విషయంపై తనకు వచ్చిన సమాచారంలో టౌన్ ప్లానింగ్ అధికారిగా పనిచేస్తున్న సోమయ్యను డైరెక్టరేట్ ఆఫ్ టౌన్ కంట్రీ ప్లానింగ్‌కు సరెండర్ చేస్తూ సబ్ కలెక్టర్ ఉత్తర్వులను జారీ చేశారు. అదే విధంగా మున్సిపాలిటీలో అవుట్ సోర్సింగ్ కింద పని చేస్తూ పలు ఆరోపణలు వచ్చినందున ప్రస్తుతం టౌన్ పానింగ్‌లో పని చేస్తున్న సుబ్రహ్మణ్యం, అకౌంటెడ్ ధనుంజయ, కంప్యూటర్ ఆపరేట్ వెంకట్, వర్క్‌ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తున్న నరేందర్‌లకు నోటీసులు జారీ చేసినట్లు తెలిపారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ మహ్మద్ యూసుఫ్, మున్సిపల్ డీఈఈ వెంకన్న, శానిటరీ ఇన్‌స్పెక్టర్ వెంకటరమణ, ఆర్ఓ జ్ఞానేశ్వరీ, టీఎంపీ పాతేపాక బక్కయ్య, టీపీఎస్ అంజయ్య, టీపీబీఓ చరణ్ తదితరులున్నారు.

సాయిబాబా ఆశీస్సులు పొందాలి


ఆలయ వార్షికోత్సవాల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే రవీంద్రకుమార్, తదితరులు

చింతపల్లి : ప్రతి ఒక్కరూ సాయిబాబా ఆశీస్సుల పొందాలని నల్లగొండ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. బుధవారం చింతపల్లి సాయిబాబా దేవాలయ వార్షికోత్సవ వేడుకలో ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దైవ చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్‌ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి, డల బీఆర్ఎస్ దేవరకొండ మండల అధ్యక్షుడు టీవీఎన్ రెడ్డి, పీఏపల్లి మండల పార్టీ అధ్యక్షుడు వల్లపు రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు ఉజ్జిని విద్యాసాగర్‌రావు, అశోక్, నీరంజన్, వందనపు ఆంజనేయులు, ఎండీ.ఖాలేద్, సిమర్ల శ్రీను యాదవ్, నల్ల శంకర్, ఎర్ర వెంకటయ్య, జక్కుల వెంకటయ్య, తంగేళ్ల శ్రీనివాస్, వెంకట్ రాములు, ధన్‌రాజ్ తదితరులు ఉన్నారు.

కొనసాగుతున్న ఆలయ వార్షికోత్సవాలు

చింతపల్లి మండల కేంద్రంలోని శ్రీ షిరిడీ సాయి బాబా ఆలయ వార్షికోత్సవాలు కొనసాగుతున్నాయి. బుధవారం గవ్యాంత పూజలు, వాస్తు పూజతో పాటు ఆలయ కమిటీ చైర్మన్ మంచి కంటి ధనంజయ్య పావని దంపతులు, ట్రస్టు సభ్యుడు కుంభం పుల్లారెడ్డి సుకన్య దంపతులు వాస్తు హోమం నిర్వహించారు. అనంతరం వేద పండితులు సహస్ర మోద లక్ష్మీ గణపతి, లక్ష్మీ కుబేర సహిత సుదర్శన హవనములు, రాజోపచారాలు, నీరాజనం కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా కమిటీ చైర్మన్ ధనుంజయ, పావని దంపతులు శివలింగానికి ఘనంగా అభిషేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ కోశాధికారి ఊరే కృష్ణయ్య, తడకమళ్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

న్యాయం చేయాలని పోలీస్ స్టేషన్ ఎదుట ఆందోళన

మిర్యాలగూడ టౌన్ : తమకు న్యాయం చేయాని కోరుతూ మిర్యాలగూడ పోలీసుస్టేషన్ ఎదుట బుధవారం ఓ బాధితురాలు ఆందోళనకు దిగింది. వివరాల్లోకి వెళ్తే .. మిర్యాలగూడ మండలంలోని తడకమళ్ల గ్రామమానికి చెందిన గంగు ఇందిరా అనే మహిళా తనకు ప్రాణహాని ఉందని ఈనెల 19న మిర్యాలగూడ రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. అక్కడ పట్టించుకోవడం లేదంటూ బుధవారం ఆందోళన దిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తన భర్త, మామ చనిపోయారని, తన పొలంలోకి తన బావలు రానివ్వడం లేదని, అంతేగాక తన ఇంటి రాళ్లు రువ్వడంతో పాటు వారితో తనకు ప్రాణహాని ఉందని ఫిర్యాదు చేసినా పట్టికోలేదన్నారు. దీంతో ఈవిషయంపై ఎస్పీని కలిసి ఫిర్యాదు చేస్తే స్టేషన్‌కు వెళ్లమనగా ఇక్కడికి వస్తే న్యాయం చేయడం లేదంటూ ఆందోళనకు దిగింది. తనను వేధిస్తున్న వారిపై ఇప్పటికీ ,ర్యలు తీసుకోలేదన్నారు. ఈ విషయంపై రూరల్ ఎస్ఐ మల్లికంటి లక్ష్మయ్య మాట్లాడుతూ ప్రస్తుతం వారి పొలాలకు సంబంధించిన కేసులు కోర్టులో ఉన్నాయని, అది సివిల్ కేసులు అని తెలిపారు. అదే విధంగా వీరు అందరు ఎస్పీని కలువడంతో నివేదిక అడగారని, ఎస్పీకి పంపిస్తున్నట్లు తెలిపారు.

దేవాలయాలు ప్రశాంతతకు నిలయాలు : జానారెడ్డి


పూజలు నిర్వహిస్తున్న మాజీ మంత్రి జానారెడ్డి

పెద్దవూర : దేవాలయాలు ప్రశాంతతకు నిలయాలని మాజీ మంత్రి జానారెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని లింగంపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీసీతారామలక్ష్మణ, హనుమన్ సమేత శ్రీరామచంద్రస్వామి విగ్రహాలు, నవగ్రహ ధ్వజస్తంభాలను ప్రతిష్ఠించారు. ఈ సందర్భంగా ఆయన దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి మాట్లాడారు. బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి, మాజీ సర్పంచ్ చామల సువర్ణ, నాయకులు ఐతబోయిన యాదయ్య, శంకర్‌యాదవ్, దిలీప్‌రెడ్డి, రాంరెడ్డి, మాజీ సర్పంచ్ కృష్ణయ్య, రమణ, కోటేష్, శివ, శంకర్ పాల్గొన్నారు.

ప్రజలకు అనుసంధానకర్తలుగా ఉండాలి

- దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్

కొండమల్లేపల్లి : ఉద్యోగులు.. ప్రభుత్వానికి ప్రజల కు అనుసంధానకర్తలుగా వ్యవహరించాలని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. బుధవారం కొండమల్లేపల్లి మండలంలోని పచ్చర్లబావి సమీపంలోని రైతు వేదికలో డీఎల్‌పీఓ శంకర్‌నాయక్ అధ్యక్షతన పారిశుద్ధ్యం, తడి చెత్త, పొడి చెత్త సేకరణ, సింగిల్ యూజ్ ప్లాస్టిక్, వర్మీ కంపోస్టు తయారీపై పంచాయతీ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, మల్టీపర్పస్ సిబ్బందికి నిర్వహించిన ఒక రోజు శిక్షణలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. గ్రామపంచాయతీల్లో పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. 500 జనాభాకుపై చిలుకు ఉన్న గ్రామపంచాయతీల్లో అదనంగా పారిశుద్ధ్య కార్మికులను ఎంపిక చేసుకునే అధికారం స్థానిక ప్రభుత్వాధికారులకే ఉంటుందని తెలిపారు. నియోజకవర్గంలోని 743 మంది గ్రామపంచాయతీ మల్టీపర్పస్ కార్మికులకు ఇళ్లు లేనట్లయితే ఇందిరమ్మ ఇళ్ల పథకంలో ఐదు లక్షల రూపాయలను ఇళ్లు నిర్మించుకోవడానికి కేటాయించనున్నట్లు తెలిపారు. అనంతరం మండలాల నుంచి ఉత్తమ పారిశుద్ధ్య కార్మికులుగా ఎంపికై న వారిని ఎమ్మెల్యే సన్మానించారు. తర్వాత పారిశుద్ధ్య కార్మికులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. అంతకుముందు బావి సమీపంలోని డంపింగ్ యార్డును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ జమున మాధవరెడ్డి, రేఖశ్రీధర్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, వేణుధర్‌రెడ్డి, సిరాజ్‌ఖాన్, వేమన్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, శ్రీనివాస్ యాదవ్, యుగంధర్‌రెడ్డి, శ్రీకాంత్, ఎంపీడీఓ బాలరాజురెడ్డి పాల్గొన్నారు.


పారిశుద్ధ్య కార్మికులతో కలిసి సహపంక్తి భోజనం చేస్తున్న ఎమ్మెల్యే

విద్యాహక్కు చట్టాన్ని అమలు చేయాలి


సబ్ కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం అందజేస్తున్న టీఆర్‌జీఎస్ నాయకులు

మిర్యాలగూడ : డివిజన్‌లోని ప్రైవేట్, కార్పొరేట్ విద్యా సంస్థల్లో విద్యాహక్కు చట్టాన్ని అమలు చేయాలని టీఆర్‌జీఎస్ వ్యవస్థాపకులు ధీరావత్ రవినాయక్ డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం అందజేసి ఆయన మాట్లాడారు. విద్యాహక్కు చట్టం -2009 ప్రకారం ప్రైవేట్, కార్పొరేట్ విద్యా సంస్థల్లో ఎస్సీ, ఎస్టీ, పేద కుటుంబాలకు చెందిన విద్యార్థులకు 25శాతం సీట్లు కేటాయించాలని నిబంధనలు ఉన్నా ప్రైవేట్ విద్యా సంస్థలు అమలు చేయడం లేదని ఆరోపించారు. అదేవిధంగా ప్రైవేట్ విద్యా సంస్థల్లో అడ్డగోలుగా ఫీజులను వసూలు చేస్తూ విద్యార్థుల తల్లిదండ్రులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల్లో విద్యా హక్కు చట్టాన్ని అమలు చేయాలని, ఫీజు దోపిడీని నివారించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా కార్యదర్శి ధీరావత్ శ్రీనునాయక్, ధనావత్ శ్రీనునాయక్, నాగునాయక్, నరేష్‌నాయక్, గణేష్ తదితరులు ఉన్నారు.

అవెన్యూ ప్లాంటేషన్ అవినీతిపై విచారణ చేపట్టాలని వినతి


సబ్ కలెక్టర్ నారాయణ్‌అమిత్‌కు వినతిపత్రం అందజేస్తున్న సీపీఎం నాయకులు

మిర్యాలగూడ : మున్సిపాలిటీలో అవెన్యూ ప్లాంటేషన్‌లో జరిగిన అవినీతిపై సమగ్ర విచారణ చేపట్టాలని సీపీఎం నాయకులు బుధవారం ఇన్‌చార్జ్ అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), సబ్‌కలెక్టర్ నారాయణ్ అమిత్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఎం టూటౌన్ కార్యదర్శి బావండ్ల పాండు మాట్లాడారు. విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వన్‌టౌన్ కార్యదర్శి మల్లు గౌతంరెడ్డి, నాయకులు ముడావత్ రవినాయక్, అయూబ్, గోవర్ధన, ఎల్.మాధవరెడ్డి, కోడిరెక్క మల్లయ్య, కృష్ణయ్య, చారి, పాపారావు, నాగేశ్వర్‌రావునాయక్ తదితరులు పాల్గొన్నారు.

బస్టాండ్‌లో సమస్యలు పరిష్కరించాలి

మిర్యాలగూడ టౌన్ : మిర్యాలగూడ ఆర్టీసీ బస్టాండ్‌లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని బీసీ మహిళా సంఘం జిల్లా కార్యదర్శి బంటు కవిత, బీసీ యువజన సంఘం నాయకులు మురళియాదవ్, సురేష్ కోరారు. ఈమేరకు బుధవారం బీసీ మహిళా సంఘం, బీసీ యువజన సంఘం ఆధ్వర్యంలో మిర్యాలగూడ ఆర్టీసీ డిపో అసిస్టెంట్ ట్రాఫిక్ మేనేజర్ భారతీబాయి, డిప్యూటీ సుపరింటెండెంట్ యాదగిరికి వినతిపత్రం అందజేశారు. మిర్యాలగూడ బస్టాండ్‌లో కనీసం సీసీ కెమెరాలు కూడా లేవని దీంతో రాత్రి వేళ ప్రయాణించే ప్రజలు ఆందోళన చెందుతున్నారని తెలిపారు. వినతిపత్రం అందజేసిన వారిలో నాయకులు కిరణ్, ప్రవీణ్, సంతోష్కుమార్ తదితరులు ఉన్నారు.


ఆర్టీసీ అసిస్టెంట్ ట్రాఫిక్ మేనేజర్‌కు వినతిపత్రం అందజేస్తున్న సంఘాల నాయకులు

నకిలీ విత్తనాలు విక్రయిస్తే పీడీ యాక్టు

తిరుమలగిరి(నాగార్జునసాగర్): నకిలీ పత్తి విత్తనాలు విక్రయిస్తే పీడీ యాక్టు అమలు స్తామని మండల వ్యవసాయ అధికారి హర్షిత హెచ్చరించారు. బుధవారం తిరుమలగిరిసాగర్ మండల కేంద్రంలో ఆమె మాట్లాడుతూ మండలంలో 18 వేల ఎకరాలకు పైగా పత్తి సాగు అయ్యే అవకాశం ఉందన్నారు. స్థానిక పరిస్థితులకు అనుకూలమైన, మంచి పేరు పొందిన విత్తనాలను మాత్రమే విత్తుకోవాలని సూచించారు. నకిలీ విత్తనాల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలన్నారు. అధీకృత డీలర్ వద్దనే విత్తనాలు కొనుగోలు చేయాలని, బోల్‌గార్డ్ -2 పత్తి విత్తన ప్యాకెట్‌కు రూ.901లు మాత్రమే చెల్లించాలని సూచించారు. విత్తనాలు కొనుగోలు చేసేటప్పుడు రైతులు తప్పనిసరిగా బిల్లు తీసుకోవాలని, పంట కాలం పూర్తయ్యే వరకు ఆ బిల్లును భద్రంగా ఉంచుకోవాలని సూచించారు. నకిలీ విత్తనాలు విక్రయిస్తే 8977751350 నంబర్‌ను సమాచారం ఇవ్వాలని కోరారు.

నకిలీ విత్తనాలు అమ్మితే చర్యలు

పాలకవీడు : నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని మండల ప్రత్యేక అధికారి శంకర్ హెచ్చరించారు. బుధవారం మండల కేంద్రంలోని విత్తనాల దుకాణాల్లో ఎంపీడీఓ లక్ష్మి, ఎస్ఐ. లక్ష్మీనర్సయ్య, మండల వ్యవసాయ అధికారిణి కల్యాణచక్రవర్తితో కలిసి తనిఖీలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రైతులు లైసెన్స్ కలిగిన డీలర్‌ల వద్దనే విత్తనాలు కొనుగోలు చేసి రశీదు పొందాలన్నారు.

డిస్పెన్సరీలో హెల్త్‌కార్డుల రిజిస్ట్రేషన్‌కు అవకాశం

రామగిరి(నల్లగొండ) : ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగులకు నల్లగొండ డిస్పెన్సరీలో హెల్త్ కార్డుల కోసం రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని ఆ సంస్థ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం నల్లగొండ రీజియన్ అధ్యక్షుడు కత్తుల యాదయ్య, సెక్రటరీ పల్‌రెడ్డి యాదగిరిరెడ్డి, భోనగిరి శంకరయ్య తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో రిటైర్డ్ ఉద్యోగులు హెల్త్‌కార్డులు పొందాలంటే తార్నాక ఆర్టీసీ ఆస్పత్రికి వెళ్లాల్సి ఉండేదన్నారు. కాని ఇప్పుడు నల్లగొండలోని డిస్పెన్సరీలో కుటుంబ సభ్యులతో కలిసి ఫొటో దిగి హెల్త్‌కార్డు పొందవచ్చని తెలిపారు. ఉమ్మడి రీజియన్‌లోని రిటైర్డ్ ఉద్యోగులు హెల్త్ కార్డు కోసం ఆధార్‌కార్డు, బస్‌పాస్, ఐడీ కార్డుతో నల్లగొండ డిస్పెన్సరినీ సంప్రదించాలన్నారు. ఉద్యోగుల అభ్యర్థన మేరకు నల్లగొండ డిస్పెన్సరీలో హెల్త్‌కార్డుకు రిజిస్ట్రేషన్ చేసుకునే అవకాశం కల్పించిన ఆర్టీసీ యాజమాన్యానికి రిటైర్డ్ ఉద్యోగులు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

సెల్ టవర్ నిర్మించొద్దని గ్రామస్తుల నిరసన

మిర్యాలగూడ : తమ గ్రామ శివారులో సెల్ టవర్ నిర్మించవద్దని మిర్యాలగూడ మండలంలోని జంకుతండా గ్రామస్తులు బుధవారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు ఉమర్‌ఖలీల్ మాట్లాడుతూ వెంకటాద్రిపాలెం గ్రామ శివారులో జంకుతండా గ్రామానికి ఆనుకొని కొత్త ఎయిర్‌టెల్ సెల్ టవర్ నిర్మించేందుకు ప్రయత్నిస్తున్నారని, అందులో భాగంగానే సెల్ టవర్ నిర్మాణానికి గుంతను తవ్వినట్లు తెలిపారు. ఇప్పటికే గ్రామ శివారులో అనేక ఇండస్ట్రీలు ఉండడం వల్ల దుమ్ము, ధూలి కారణంగా అనారోగ్యానికి గురవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పుడు సెల్‌టవర్ నిర్మించి ప్రజల ప్రాణాలతో చెలగాటమాడవద్దని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు నగేష్, ప్రసాద్, భాస్కర్, మైసమ్మ, ఝాన్సీ, ఇబ్రహీం, ఖయ్యూం, నజీర్ పాల్గొన్నారు.


జంకుతండాలో టవర్ నిర్మించేందుకు తీసిన గుంత వద్ద నిరసన వ్యక్తం చేస్తున్న గ్రామస్తులు

మద్యం సేవించి వాహనాలు నడపొద్దు : ఎస్ఐ


మాల్ వెంకటేశ్వరనగర్ లో వాహనదారులకు డ్రంకెన్ డ్రైవ్ టెస్ట్ చేస్తున్న ఎస్ఐ రామ్మూర్తి

చింతపల్లి: చింతపల్లి మండల పరిధిలోని హైదరాబాద్ -నాగార్జునసాగర్ రాష్ట్ర రహదారిపై మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ రామ్మూర్తి హెచ్చరించారు. బుధవారం చింతపల్లి మండల పరిధిలోని మాల్ వెంకటేశ్వర నగర్ చెక్‌పోస్ట్ వద్ద డ్రంకెన్‌డ్రైవ్ కేసులను నమోదు చేశారు. హైదరాబాద్ వైపు నుంచి మల్లేపల్లి వైపు వెళ్తున్న ద్విచక్ర వాహనాలతోపాటు కార్లు ఇతర వాహనాలను తనిఖీ చేశారు. మద్యం సేవించి వాహనం నడుపుతున్న పదిమంది వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చింతపల్లి మండల కేంద్రంతో పాటు మాల్ వెంకటేశ్వర నగర్ లో రోజూ వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

నేడు చెన్నమనేనిపల్లిలో సీపీఐ మండల మహాసభ

కొండమల్లేపల్లి : మండల పరిధిలోని చెన్నమనేనిపల్లిలో గురువారం సీపీఐ మండల మహాసభ నిర్వహించనున్నట్లు పార్టీ మండల కార్యదర్శి గుమ్మకొండ వెంకటేశ్వర్‌రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో వెల్లడించారు. ఈ సభను విజయవంతం చేయాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం కార్మికుల హక్కులను కాలరాస్తూ కార్పొరేట్ సంస్థలకు కొమ్ముకాస్తోందని విమర్శించారు.